జై శ్రీమన్నారాయణ!

శ్రీరామపాదుకా పట్టాభిషేక సందర్భముగా

# శ్రీరామ పాదుకారాధన




श्री भगवद् रामानुज | **శ్రీభగవత్ రామానుజులు** | SRI BHAGAVAD RAMANUJA

1017 - 1137

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి మంగళాశాసనములు


## శ్రీరామపాదుకా పట్టాభిషేక నిర్వహణ సమితి


- వికాసతరంగిణి/జీవా , శ్రీరాంనగర్, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా. 509325.
- జెట్ - సీతానగరం, 522501. గుంటూరు జిల్లా. ఫోన్ 08645 272929

జై శ్రీమన్నారాయణ!

శ్రీరామపాదుకా పట్టాభిషేక సందర్భముగా

# శ్రీరామ పాదుకారాధన



**శ్రీరామపాదుకా పట్టాభిషేక నిర్వహణ సమితి**

**వికాసతరంగిణి/జీవా**

**శ్రీరాంనగర్, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా. 509325.**

# శ్రీరామ పాదుకారాధన - 2015

శ్రీరామపాదుకా పట్టాభిషేక సందర్భముగా ప్రకటితము

వివరములకు


1 **వికాసతరంగిణి/ జీవా/శ్రీరామానుజ సహస్రాబ్ది**

**శ్రీరాంనగర్, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా. 509325.**

**ఫోన్ 95535 49974/72**

2 **జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్**

**సీతానగరం - 522501. గుంటూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్**

**ఫోన్ 08645 272929.**

## Contact Us

ramapadaseva@gmail.com

jetsitanagaram@yahoo.com

## Visit Us

www.chinnajeeyar.org

www.sriramanujasahasrabdi.org

జైశ్రీమన్నారాయణ

# శ్రీరామ పాదుకారాధన

స్నానం చేసి ఉతికి ఆరవేసిన వస్త్రాలు ధరించి, నుదుట ఊర్ధ్వపుండ్రము (బొట్టు) ధరించాలి. స్వామి సన్నిధిలో ముందుగా దీపారాధన చేయాలి. శరీరము లోపల, బయట మానసిక శుద్ధికి **"పుణ్డరీకాక్ష"** అని మూడు సార్లు స్మరించాలి.

**అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోఽపి వా ।**
**యస్స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాఽభ్యంతర శ్శుచిః ॥**
**"పుండరీకాక్ష! పుండరీకాక్ష! పుండరీకాక్షాయ నమః"**

బ్రొటన వ్రేలుతో నీరు తలపై చల్లుకోవాలి.

మనస్సును భగవంతునిపై నిలిపి ఆచమనము చేయాలి. మీ కుడిచేతిని గోకర్ణ ఆకృతిలో ఉంచి 3 సార్లు వేరువేరుగా తీర్థాన్ని త్రాగాలి. తలపై పూసుకొన కూడదు.

## ఆచమ్య

**ఓం అచ్యుతాయ నమః** మొదటిసారి త్రాగాలి.

**ఓం అనన్తాయ నమః** రెండవసారి త్రాగాలి.

**ఓం గోవిందాయ నమః** మూడవసారి త్రాగాలి.

చేతిని కొద్ది నీటితో శుభ్రపరచి, శరీరాన్ని భగవన్నామాలాతో స్పృశించాలి.

**ఓం కేశవాయ నమః** కుడిచేతి బొటన వ్రేలుతో కుడి పెదవులకు కుడివైపు తాకవలెను.

**ఓం నారాయణాయనమః** కుడి బొటన వ్రేలుతో ఎడమవైపు తాకవలెను.

**ఓం మాధవాయనమః** కుడి ఉంగరపు వ్రేలుతో కుడి కంటిని తాకవలెను.

| | |
|---|---|
| **ఓం గోవిన్దాయ నమః** | కుడి ఉంగరపు వ్రేలుతో ఎడమ కంటిని తాకవలెను. |
| **ఓం విష్ణవే నమః** | కుడి చూపుడు వ్రేలుతో ముక్కు కుడివైపున తాకవలెను. |
| **ఓం మధుసూదనాయనమః** | కుడిచూపుడు వ్రేలుతో ముక్కు ఎడమవైపు తాకవలెను. |
| **ఓం త్రివిక్రమాయ నమః** | కుడి చిటికెన వ్రేలుతో కుడిచెవిని తాకవలెను. |
| **ఓం వామనాయ నమః** | కుడి చిటికెను వ్రేలుతో ఎడమ చెవిని తాకవలెను. |
| **ఓం శ్రీధరాయ నమః** | ఐదు వ్రేళ్ళతో కుడి భుజాన్ని తాకవలెను. |
| **ఓం హృషీకేశాయ నమః** | ఐదు వ్రేళ్ళతో ఎడమ భుజాన్ని తాకవలెను. |
| **ఓం పద్మనాభాయ నమః** | నాభిని తాకవలెను. |
| **ఓం దామోదరాయనమః** | హృదయాన్ని, నుదురును తాకవలెను. |

ఇప్పుడు శరీరమంతా భగవన్నామాంకితమైనది, ఎడమ అరచేతిలో కుడి అరచేతిని అడ్డంగ చేర్చి కుడి తొడపై ఉంచి సంకల్పాన్నిచెప్పాలి.

## సంకల్పం

**శ్రీగోవిన్ద గోవిన్ద గోవిన్ద శ్రీమహావిష్ణోరాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్రీ శ్వేతవారాహ కల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖణ్డే, శకాబ్దే, మేరోః దక్షిణదిగ్భాగే, శ్రీరంగస్య ఉత్తరదిక్ప్రదేశే, గంగా కావేర్యోః మధ్యదేశే,**

**భగవద్భాగవత ఆచార్య సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన, శ్రీప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే, శ్రీమన్మథనామ సంవత్సరే..... అయనే.....ఋతౌ.....మాసే.....పక్షే..... శుభతిథౌ......వాసరే..... శుభనక్షత్రే శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ, భగవద్భాగవత ఆచార్య కైంకర్య రూపేణ, లోకక్షేమార్థం, సకల సంపత్ సమృద్ధ్యర్థం, సర్వజన సౌహార్థసిద్ధ్యర్థం, విశేషతః, ఆచార్య కృపయా శ్రీరామానుజ పదసేవా కైంకర్య ప్రాప్త్యర్థం, శ్రీరామ పాదుకారాధనం అద్య కరిష్యే.** (కుడి ఉంగరపు వేలితో నీటిని తాకాలి).

## ఉపచారములు

**ఓం సమస్త పరివారాయ సర్వదివ్య మంగళ విగ్రహాయ**
**శ్రీమతే నారాయణాయనమః** నమస్కరించాలి.

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**ధ్యాయామి ధ్యానం సమర్పయామి.**

శ్రీరామపరివారాన్ని, వారిని చూపే శ్రీరామానుజాది ఆచార్య పరివారాన్ని మనసులో ధ్యానించాలి.

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**ఆవాహయామి** (దోసిలి చూపుతూ హృదయంలోంచి పాదుకలపైకి రమ్మని పిలవాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**ఆసనం సమర్పయామి** (పాదుకలపై మెత్తని పుష్పాలు సమర్పించాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**అర్ఘ్యం సమర్పయామి** (ఉద్ధరిణతో నీటిని ఒకసారి స్వామి హస్తాలకు సమర్పించాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**పాద్యం సమర్పయామి** (రెండుసార్లు నీటిని తీసుకొని స్వామి పాదాలకు చూపి వేరుపాత్రలో ఉంచాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**ఆచమనీయం సమర్పయామి** (వేరువేరుగా 3సార్లు నీటిని స్వామి కుడిచేతికి నోటికి చూపి వేరుపాత్రలో ఉంచాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**స్నానం సమర్పయామి** (పాదుకలను అభిషేకించండి, ఉంటే, పాలు, పెరుగు, తేనే, నేయి, ఫలరసాలు, మంచినీరుతో)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**ప్లోతవస్త్రం సమర్పయామి** (వస్త్రంతో తుడవాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**వస్త్రయుగ్మం సమర్పయామి** (పుష్పాలు సమర్పించాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**ఊర్ధ్వపుండ్రం సమర్పయామి** (బొటుపెట్టాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**యజ్ఞోపవీతం సమర్పయామి** (ముడివేసిన దారం సమర్పించాలి)

శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః
హరిద్రాచూర్ణం సమర్పయామి (పసుపును సమర్పించాలి)

శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః
కుంకుమాది పరిమళద్రవ్యాణి సమర్పయామి
(కుంకుమను సమర్పించాలి)

శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః
దివ్యశ్రీచన్దనం సమర్పయామి (గంధము సమర్పించాలి)

శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః
సర్వాభరణాలంకారాన్ సమర్పయామి
(పుష్పాలు సమర్పించాలి)

శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం ।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ॥

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం,
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్ ।
ఆజానుబాహుం అరవిన్ద దళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

యోనిత్య మచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే ।
అస్మద్గురోః భగవతోఽస్య దయైకసింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే" ॥

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**

**పుష్పైఃపూజయామి** పుష్పాలతో అర్చించండి. అలంకరించిన స్వామిని ఒకసారి మనస్సుతో దర్శించి ప్రార్థన చేస్తూ,

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**

***(వ్యూహనామాలతో ప్రారంభించి పూజించవలెను)***

ఓం కేశవాయనమః
ఓం నారాయణాయ నమః
ఓం మాధవాయ నమః
ఓం గోవిన్దాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం మధుసూదనాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం వామనాయ నమః
ఓం శ్రీధరాయ నమః
ఓం హృషీకేశాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం సంకర్షణాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః
ఓం అనిరుద్ధాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం అధోక్షజాయ నమః

ఓం నారసింహాయ నమః

ఓం అచ్యుతాయ నమః

ఓం జనార్ధనాయ నమః

ఓం ఉపేంద్రాయ నమః

ఓం హరయే నమః

ఓం శ్రీకృష్ణాయ నమః

*****

## శ్రీరామాష్టోత్తర శతనామావళిః

ఓం శ్రీరామాయ నమః

ఓం రామభద్రాయ నమః

ఓం రామచన్ద్రాయ నమః

ఓం శాశ్వతాయ నమ

ఓం రాజీవలోచనాయ నమః

ఓం శ్రీమతే నమః

ఓం రాజేన్ద్రాయ నమః

ఓం రఘుపుఙ్గవాయ నమః

ఓం జానకీవల్లభాయ నమః

ఓం జైత్రాయ నమః 10

ఓం జితామిత్రాయ నమః

ఓం జనార్ధనాయ నమః

ఓం విశ్వామిత్ర ప్రియాయ నమః

ఓం దాన్తాయ నమః

ఓం శరణత్రాణ తత్పరాయ నమః

ఓం వాలి ప్రమథనాయ నమః

ఓం వాగ్మినే నమః

ఓం సత్యవాచే నమఃఓం సత్యవిక్రమాయ నమః

ఓం సత్య వ్రతాయ నమః 20

ఓం వ్రత ధరాయ నమః

ఓం సదా హనుమ దాశ్రితాయ నమః

ఓం కౌసలేయాయ నమః

ఓం ఖరధ్వంసినే నమః

ఓం విరాధవధ పండితాయ నమః

ఓం విభీషణ పరిత్రాత్రే నమః

ఓం హరకోదణ్డ ఖణ్డనాయ నమః

ఓం సప్తసాల ప్రభేత్రే నమః

ఓం దశగ్రీవ శిరో హరాయ నమః

ఓం జామదగ్న్య మహాదర్పదళనాయనమః 30

ఓం తాటకాన్తకాయ నమః

ఓం వేదాన్తసారాయ నమః

ఓం వేదాత్మనే నమః

ఓం భవరోగస్య భేషజాయ నమః

ఓం దూషణ త్రిశిరో హన్త్రే నమః

ఓం త్రిమూర్తయే నమః

ఓం త్రిగుణాత్మకాయ నమః

ఓం త్రివిక్రమాయ నమః

ఓం త్రిలోకాత్మనే నమః

ఓం పుణ్యచారిత్ర కీర్తనాయ నమః 40

ఓం త్రిలోక రక్షకాయ నమః

ఓం ధన్వినే నమః

ఓం దణ్డకారణ్య కర్తనాయ నమః

ఓం అహల్యాశాప శమనాయ నమః

ఓం పితృభక్తాయ నమః

ఓం వరప్రదాయ నమః

ఓం జితేన్ద్రియాయ నమః

ఓం జితక్రోధాయ నమః

ఓం జితామిత్రాయ నమః

ఓం జగద్గురవే నమః 50

ఓం ఋక్ష వానర సంఘాతినే నమః

ఓం చిత్రకూట సమాశ్రయాయ నమః

ఓం జయన్తత్రాణ వరదాయ నమః

ఓం సుమిత్రాపుత్ర సేవితాయ నమః

ఓం సర్వదేవాది దేవాయ నమః

ఓం మృతవానర జీవనాయ నమః

ఓం మాయా మారీచ హన్త్రే నమః

ఓం మహాదేవాయ నమః
ఓం మహా భుజాయ నమః
ఓం సర్వదేవ స్తుతాయ నమః 60
ఓం సౌమ్యాయ నమః
ఓం బ్రహ్మణ్యాయ నమః
ఓం మునిసంస్తుతాయ నమః
ఓం మహాయోగినే నమః
ఓం మహోదారాయ నమః
ఓం సుగ్రీవేప్సిత రాజ్యదాయ నమః
ఓం సర్వపుణ్యాధికఫలాయ నమః
ఓం స్మృత సర్వాఘ నాశనాయ నమః
ఓం ఆదిపురుషాయ నమః
ఓం పరమపురుషాయ నమః 70
ఓం మహాపురుషాయ నమః
ఓం పుణ్యోదయాయ నమః
ఓం దయాసారాయ నమః
ఓం పురాణ పురుషోత్తమాయ నమః
ఓం స్మితవక్త్రాయ నమః
ఓం మితభాషిణే నమః
ఓం పూర్వభాషిణే నమః
ఓం రాఘవాయ నమః

ఓం అనన్తగుణ గంభీరాయ నమః

ఓం ధీరోదాత్త గుణోత్తమాయ నమః 80

ఓం మాయామానుష చారిత్రాయ నమః

ఓం మహాదేవాది పూజితాయ నమః

ఓం సేతుకృతే నమః

ఓం జితవారాశయే నమః

ఓం సర్వతీర్థ మయాయ నమః

ఓం హరయే నమః

ఓం శ్యామాఙ్గాయ నమః

ఓం సున్దరాయ నమః

ఓం శూరాయ నమః

ఓం పీతవాససే నమః 90

ఓం ధనుర్ధరాయ నమః

ఓం సర్వయజ్ఞాధిపాయ నమః

ఓం యజ్వనే నమః

ఓం జరామరణ వర్జితాయ నమః

ఓం విభీషణ ప్రతిష్ఠాత్రే నమః

ఓం సర్వాపగుణ వర్జితాయ నమః

ఓం పరమాత్మనే నమః

ఓం పరస్మై బ్రహ్మణే నమః

ఓం సచ్చిదానన్ద విగ్రహాయ నమః

ఓం పరంజ్యోతిషే నమః

ఓం పరంధామ్నే నమః 100

ఓం పరాకాశాయ నమః

ఓం పరాత్పరాయ నమః

ఓం పరేశాయ నమః

ఓం పారగాయ నమః

ఓం పారాయ నమః

ఓం సర్వదేవాత్మకాయ నమః

ఓం పరాయ నమః 108

**ఇతి శ్రీ రామాష్టోత్తర శతనామావళిః**

*****

# శ్రీరామానుజాష్టోతర శతనామావళిః

ఓం రామానుజాయ నమః

ఓం పుష్కరాక్షాయ నమః

ఓం యతీన్ద్రాయ నమః

ఓం కరుణాకరాయ నమః

ఓం కాన్తిమత్యాత్మజాయ నమః

ఓం శ్రీమతే నమః

ఓం లీలామానుష విగ్రహాయ నమః

ఓం సర్వశాస్త్రార్థ తత్త్వజ్ఞాయ నమః

ఓం సర్వజ్ఞాయ నమః

ఓం సజ్జనప్రియాయ నమః 10

ఓం నారాయణ కృపాపాత్రాయ నమః

ఓం శ్రీభూతపుర నాయకాయ నమః

ఓం అనఘాయ నమః

ఓం భక్త మన్దారాయ నమః

ఓం కేశవానన్ద వర్ధనాయ నమః

ఓం కాఞ్చీపూర్ణ ప్రియసఖాయ నమః

ఓం ప్రణతార్తి వినాశకాయ నమః

ఓం పుణ్యసంకీర్తనాయ నమః

ఓం పుణ్యాయ నమః

ఓం బ్రహ్మరాక్షస మోచకాయ నమః 20

ఓం యాదవాపాదితాపార్థ వృక్షచ్ఛేద కుఠారకాయ నమః

ఓం అమోఘాయ నమః

ఓం లక్ష్మణ మునయే నమః

ఓం శారదాశోక నాశనాయ నమః

ఓం నిరన్తర జనాజ్ఞాన నిర్మోచన విచక్షణాయ నమః

ఓం వేదాన్తద్వయ సారజ్ఞాయ నమః

ఓం వరదా యామ్బుదాయకాయ నమః

ఓం పరేఙ్గితజ్ఞాయ నమః

ఓం నీతిజ్ఞాయ నమః

ఓం యామునాఙ్గుళి మోచకాయ నమః 30

ఓం దేవరాజకృపాలబ్ధ షడ్వాక్యార్థ మహోదధయే నమః
ఓం పూర్ణార్యలబ్ధ సన్మన్త్రాయ నమః
ఓం శౌరిపాదాబ్జ షట్పదాయ నమః
ఓం త్రిదణ్డధారిణే నమః
ఓం బ్రహ్మజ్ఞాయ నమః
ఓం బ్రహ్మధ్యాన పరాయణాయ నమః
ఓం రఙ్గేశ కైఙ్కర్యరతాయ నమః
ఓం విభూతిద్వయ నాయకాయ నమః
ఓం గోష్ఠీపూర్ణ కృపాలబ్ధ మన్త్రరాజ ప్రకాశకాయ నమః
ఓం వరరఙ్గానుకమ్పాత్త ద్రావిడామ్నాయ పారగాయ నమః
ఓం మాలాధరార్యసుజ్ఞాత ద్రావిడామ్నాయ తత్త్వధియే నమః
ఓం చతుస్సప్తతి శిష్యాఢ్యాయ నమః
ఓం పఞ్చాచార్య సమాశ్రయాయ నమః
ఓం ప్రపీత విషతీర్థామ్భః ప్రకటీ కృత వైభవాయ నమః
ఓం పవిత్రీకృత కూరేశాయ నమః
ఓం భాగినేయ త్రిదణ్డకాయ నమః
ఓం కూరేశ దాశరథ్యాది చరమార్థ ప్రదాయకాయ నమః
ఓం రఙ్గేశ వేఙ్కటేశాది ప్రకటీకృత వైభవాయ నమః
ఓం దేవరాజార్చన రతాయ నమః
ఓం మూకముక్తి ప్రదాయకాయ నమః 50
ఓం యజ్ఞమూర్తి ప్రతిష్ఠాత్రే నమః

ఓం మన్నాథాయ నమః
ఓం ధరణీధరాయ నమః
ఓం వరదాచార్య సద్భ క్తాయ నమః
ఓం యజ్ఞేశార్తి వినాశకాయ నమః
ఓం అనన్తాభీష్ట ఫలదాయ నమః
ఓం విట్ఠలేన్ద్ర ప్రపూజితాయ నమః
ఓం శ్రీశైలపూర్ణకరు ణాలబ్ధ రామాయణార్థకాయ నమః
ఓం ప్రపత్తి ధర్మైకరతాయ నమః
ఓం గోవిన్దార్య ప్రియానుజాయ నమః 60
ఓం వ్యాస సూత్రార్థ తత్త్వజ్ఞాయ నమః
ఓం బోధాయనమతానుగాయ నమః
ఓం శ్రీభాష్యాది మహాగ్రన్థకారకాయ నమః
ఓం కలినాశనాయ నమః
ఓం అద్వైతమత విచ్ఛేత్త్రే నమః
ఓం విశిష్టాద్వైత పాలకాయ నమః
ఓం కురఙ్గనగరీ పూర్ణ మన్త్రరత్నోపదేశకాయ నమః
ఓం వినాశితాఖిలమతాయ నమః
ఓం శేషీకృత రమాపతయే నమః
ఓం పుత్రీకృత శఠారాతయే నమః 70
ఓం శఠజిత్ సూక్తి వర్ధనాయ నమః
ఓం భాషాదత్త హయగ్రీవాయ నమః

ఓం భాష్యకారాయ నమః

ఓం మహాయశసే నమః

ఓం పవిత్రీకృత భూభాగాయ నమః

ఓం కూర్మనాథ ప్రకాశకాయ నమః

ఓం శ్రీవేఙ్కటాచలాధీశ శఙ్ఖ చక్ర ప్రదాయకాయ నమః

ఓం శ్రీ వేంకటేశ శ్వశురాయ నమః

ఓం శ్రీరమాసఖ దేశికాయ నమః

ఓం కృపామాత్ర ప్రసన్నార్యాయ నమః 80

ఓం గోపికా మోక్షదాయకాయ నమః

ఓం సమీచీనార్య సచ్ఛిష్య సత్కృతాయ నమః

ఓం వైష్ణవ ప్రియాయ నమః

ఓం క్రిమికణ్ఠనృప ధ్వంసినే నమః

ఓం సర్వ మన్త్రమహోదధయే నమః

ఓం అఙ్గీకృతాన్ధ్రపూర్ణాఖ్యాయ నమః

ఓం సాలగ్రామ ప్రతిష్ఠితాయ నమః

ఓం శ్రీ భక్త గ్రామ పూర్ణేశాయ నమః

ఓం విష్ణువర్ధన రక్షకాయ నమః 90

ఓం బౌద్ధధ్వాన్త సహస్రాంశవే నమః

ఓం శేషరూప ప్రదర్శకాయ నమః

ఓం నగరీకృత వేదాద్రయే నమః

ఓం ఢిల్లీశ్వర సమర్చితాయ నమః

ఓం నారాయణ ప్రతిష్ఠాత్రే నమః
ఓం సంపత్ పుత్ర విమోచకాయ నమః
ఓం సంపత్ కుమారజనకాయ నమః
ఓం సాధులోక శిఖామణయే నమః
ఓం సుప్రతిష్ఠిత గోవిన్దరాజాయ నమః
ఓం పూర్ణమనోరథాయ నమః
ఓం గోదాగ్రజాయ నమః 100
ఓం దిగ్విజేత్రే నమః
ఓం గోదాభీష్ట ప్రపూరకాయ నమః
ఓం సర్వ సంశయ విచ్ఛేత్రే నమః
ఓం విష్ణులోక ప్రదాయకాయ నమః
ఓం అవ్యాహత మహద్వర్త్మనే నమః
ఓం యతి రాజాయ నమః
ఓం జగద్గురవే నమః
ఓం శ్రీమతే రామానుజాయ నమః 108

ఇతి శ్రీరామానుజాష్టోత్తర శతనామావళిః

ఓం శ్రీమహాలక్ష్మ్యై నమః
ఓం శ్రీదేవ్యై నమః
ఓం శ్రీభూదేవ్యై నమః
ఓం శ్రీనీళాదేవ్యై నమః
ఓం శ్రీగోదాదేవ్యై నమః

ఓం శ్రీమతే అనన్తాయ నమః

ఓం శ్రీమతే గరుడాయ నమః

ఓం శ్రీమతే విష్వక్సేనాయ నమః

ఓం శ్రీపరాంకుశాయ నమః

ఓం శ్రీమతే రామానుజాయ నమః

ఓం శ్రీమద్వరవరమునయే నమః

ఓం స్వాచార్యేభ్యో నమః

ఓం పూర్వాచార్యేభ్యో నమః

*****

**ఓం సమస్త పరివారాయ సర్వదివ్య మంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః**

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**ధూపం ఆఘ్రాపయామి** (అగరు ధూపాన్ని చూపాలి)

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**దీపం సందర్శయామి** (దీపం చూపాలి)

**శుద్ధ ఆచమనీయం సమర్పయామి**

మూడు మార్లు స్వామికి నీటినిచూపించాలి.

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**
**నైవేద్యం సమర్పయామి** "ఓం" అని స్మరిస్తూ పండ్లు, పాలను, మృగముద్రతో, సమర్పించాలి. రాజభోగం అయితే ఐదువేళ్ళను కలిపి గ్రాసముద్రలో సమర్పించాలి.

**హస్తౌ ప్రక్షాళయామి,** చేతులు కడుగవలెను.

**పాదౌ ప్రక్షాళయామి,** పాదములను కడుగవలెను.

**గండూషణం సమర్పయామి.** పుక్కిలించుటకు ఆచమనీయం సమర్పించాలి.

**తాంబూలం సమర్పయామి.** తాంబూలాన్ని సమర్పించాలి.

**శ్రీరామపాదుకాయుగ్మాయ శ్రీమతే రామానుజాయ నమః**

**నీరాజనం సమర్పయామి** (హారతి సమర్పిస్తూ)

**శ్రియఃకాన్తాయ కళ్యాణ నిధయే నిధయేర్థినాం ।**
**శ్రీవేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥**

**మంగళం కోసలేన్ద్రాయ మహనీయ గుణాత్మనే ।**
**చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్ ॥**

**ఆసాద్య నగరీం దివ్యాం అభిషిక్తాయ సీతయా ।**
**రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్ ॥**

**శేషో వా సైన్యనాథో వా శ్రీపతిర్వేతి సాత్త్వికైః ।**
**వితర్క్యాయ మహాప్రాజ్ఞైః భాష్యకారాయ మంగళమ్ ॥**

**మంగళాశాసనపరైః మదాచార్యపురోగమైః ।**
**సర్వైశ్చ పూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మంగళమ్ ॥**

హారతిని ప్రక్కన ఉంచి నీరుని ప్రోక్షించి, నమస్కారం చేయాలి.

**మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం రఘూత్తమ!**

**యత్కృతన్తు మయా దేవ పరిపూర్ణం తదస్తు తే ॥**

# క్షమాప్రార్థన

ఉపచారాపదేశేన కృతాన్ అహరహర్మయా ।
అపచారానిమాన్ సర్వాన్ క్షమస్వ పురుషోత్తమ! ॥

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః ।
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తాః సుఖినో భవంతు ॥

కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ ।
దేశోయం క్షోభ రహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః ॥

కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతే స్స్వభావాత్ ।
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥

**శ్రీమన్నారాయణాయేతి సమర్పయామి**

**సర్వం శ్రీకృష్ణార్పణమస్తు**

* శ్రీరామ పరివారాన్ని, ఆచార్య పరివారాన్ని హృదయంలోనికి ఆహ్వానించుకొని, విశ్రమింపచేయాలి.
* వీలయినంతసమయం, భజనలు, కీర్తనలూ, అందరూ భజించి గానం చేయాలి. ప్రసాదాన్ని అందరికీ పంచి తామూ స్వీకరించాలి.
* శ్రీరామాయణాన్ని, రామానుజ చరిత్రనూ అందరికీ చదివి వినిపించాలి.
* పాదుకలను తీసుకొని గోష్ఠితో పట్టాభిషేకానికి రావాలి. వాటిని సంస్కరించి, తిరిగి మీకు నిత్యారాధనకు శ్రీస్వామివారు అనుగ్రహిస్తారు.
* అప్పుడు మీకందించిన ప్రసాదాన్ని మీ ప్రాంతంలోని భగవద్బంధువులందరికీ పంచవచ్చును.

## నిత్యమూ చదువుకోదగిన ప్రార్థనలు

ముదలియాండాన్ ప్రసాదించిన

# ధాటీపంచకము

పాదుకే యతిరాజస్య కథయన్తి యదాఖ్యయా ।
తస్య దాశరథేః పాదౌ శిరసా ధారయామ్యహమ్ ॥

పాషండ ద్రుమషండ దావదహన శ్చార్వాక శైలాశనిః
బౌద్ధధ్వాన్త నిరాసవాసరపతిః జైనేభ కంఠీరవః ।
మాయావాది భుజంగభంగ గరుడః త్రైవిద్యచూడామణిః
శ్రీరంగేశ జయధ్వజో విజయతే రామానుజోఽయం మునిః ॥

పాషండషండ గిరిఖండన వజ్రదండాః
ప్రచ్ఛన్నబౌద్ధ మకరాలయ మంథదండాః ।
వేదాంతసార సుఖదర్శన దీపదండాః
రామానుజస్య విలసంతి మునే స్త్రిదండాః ॥ 2

చారిత్రోద్ధారదండం చతుర నయపథాలంక్రియా కేతుదండం
సద్విద్యా దీపదండం సకలకలికథా సంహృతేః కాలదండమ్ ।
త్రయ్యన్తాలంబదండం త్రిభువనవిజయచ్ఛత్ర సౌవర్ణదండం
ధత్తే రామానుజార్యః ప్రతికథక శిరో వజ్రదండం త్రిదండమ్ ॥

త్రయ్యా మాంగల్యసూత్రం త్రియుగ యుగపథాఽ
రోహణాఽలంబసూత్రం

సద్విద్యాదీపసూత్రం సకలకలికథా సంహతేః కాలసూత్రమ్ ।
ప్రజ్ఞాసూత్రం బుధానాం ప్రశమధన మనఃపద్మినీనాళసూత్రం
రక్షాసూత్రం మునీనాం జయతి యతిపతేః వక్షసి బ్రహ్మసూత్రమ్॥

పాషండసాగర మహాబడబాముఖాగ్నిః
శ్రీరంగరాజ చరణాంబుజ మూలదాసః ।
శ్రీవిష్ణులోక మణిమండప మార్గదాయీ
రామానుజో విజయతే యతిరాజరాజః ॥ 5

పాదుకే యతిరాజస్య కథయన్తి యదాఖ్యయా ।
తస్య దాశరథేః పాదౌ శిరసా ధారయామ్యహమ్ ॥

ధాటీపంచకం సమాప్తమ్

## మౌక్తికములు

కాషాయశోభి కమనీయ శిఖానివేశం
దణ్డత్రయోజ్జ్వలకరం విమలోపవీతమ్ ।
ఉద్యద్దినేశనిభ ముల్లసదూర్ధ్వపుండ్రం
రూపం తవాఽస్తు యతిరాజ! దృశో ర్మమాగ్రే ॥ 1

ఏతాని తాని భువనత్రయ పావనాని
సంసారరోగ శకలీ కరణౌషధాని ।
జిహ్వాతలే మమ లిఖాని యథా శిలాయాం
రామానుజేతి చతురా ణ్యమృతాక్షరాణి ॥ 2

నమః ప్రణవశోభితం నవ కషాయ ఖండాంబరం
త్రిదండ పరిమండితం త్రివిధతత్త్వ నిర్వాహకమ్ ।
దయాంచిత దృగంచలం దళితవాది వాగ్వైభవం
క్షమాది గుణసాగరం శరణ మేమి రామానుజమ్ ॥ 3

నచేత్ రామానుజేత్యేషా చతురా చతురక్షరీ ।
కామవస్థాం ప్రపద్యన్తే జన్తవో హన్త! మాదృశః ॥ 4

పుణ్యాంభోజ వికాసాయ పాపధ్వాన్త క్షయాయ చ ।
శ్రీమానావిరభూద్భూమౌ రామానుజ దివాకరః ॥ 5

తృణీకృత విరించాది నిరంకుశ విభూతయః ।
రామానుజ పదాంభోజ సమాశ్రయణశాలినః ॥ 6

సత్యం సత్యం పున స్సత్యం యతిరాజో జగద్గురుః ।
స ఏవ సర్వలోకానా ముద్ధర్తా నాస్తి సంశయః ॥ 7

అపగత మదమానైః అంతిమోపాయనిష్ఠైః
అధిగత పరమార్థైః అర్థకామానపేక్షైః ।
నిఖిలజన సుహృద్భిః నిర్జితక్రోధలోభైః
వరవరమునిభృత్యైః అస్తు మే నిత్యయోగః ॥ 8

**శ్రీమతే రామానుజాయ నమః**

## భజయతిరాజ స్తోత్రమ్

సత్యం సత్యం పునస్సత్యం యతిరాజో జగద్గురుః ।
స ఏవ సర్వలోకానాం ఉద్ధర్తా నాస్తి సంశయః ॥

భజయతిరాజం భజయతిరాజం భజ యతిరాజం భవభీరో ।
శ్రీరంగేశ జయాశ్రయకేతుః, శ్రితజనసంరక్షణ జీవాతుః ।
భవభయ జలధేరేష హి సేతుః పద్మానేతుః ప్రణతౌ హేతుః ॥ ॥భజ॥

ఆదౌ జగదాధార శ్శేషః, తదను సుమిత్రా నందనవేషః
తదుపరి ధృత హల ముసల విశేషః తదనంతర మభవ ద్గురు రేషః ॥
॥భజ॥

భుజ్క్తే వైషయికం సుఖమన్యః ప్రచకాస్త్యే వా నశ్న న్నన్యః ।
ఇతి య స్తత్వం ప్రాహ వదాన్యః తస్మా దధికః కోఽను వదాన్యః ॥
॥భజ॥

నష్టే నయనే కస్యాలోకః చిత్తేమత్తే కస్య వివేకః ।
క్షీణే పుణ్యే క స్సురలోకః కామేధూతే క స్తవ శోకః ॥ ॥భజ॥

నిశి వనితాసుఖనిద్రాలోలః ప్రాతః పరదూషణ పటుశీలః ।
అన్తర్యాతి నిజాయుః కాలః కిం జానాతి నరః పశులీలః ॥ ॥భజ॥

కేచి ల్లీలా లాలస గతయః కేచి ద్బాలా లాలిత రతయః ।
కేచి డ్డోలాయిత హత మతయః కేపి న సంత్యర్చితయతిపతయః ॥
॥భజ॥

యా వా నబలో జరయా దేహః తావా న్ప్రబలో విషయే మోహః ।
వచసి విరక్తి శ్రుతిపరివాహో మనసి హితస్త్వపరోపి వివాహః ॥॥భజ॥

కలుషనికాయం లలనాకాయం పశ్య న్మృహ్యాసి సాయం సాయం ।
జహి జహి హేయం తద్వ్యవసాయం భజనిరపాయం చరమోపాయం
॥భజ॥

రాత్రిం దివమపి భిక్షాచర్యా కలహోయైవా గచ్ఛతి భార్యా ।
మధ్యే బాంధవసేవా కార్యా కథయ కదా తవ దేవసపర్యా ॥ ॥భజ॥

అంధం నయనం భూమౌ శయనం మందం వచనం మలినం వదనమ్
తస్మిన్ కాలే గోప్తుం సదనం, వాంఛసి దత్తతనూజానయనమ్ ॥॥భజ॥

తాళచ్ఛదకృత కుబ్జ కుటీరః సాయం సంధ్యా కబళాహారః ।
వివిధ పటచ్ఛరధారః క్రూరః సోఽపి విరించి సమాహంకారః ॥
॥భజ॥

మంత్ర ద్రవ్య విశుద్ధో యాగః సర్వారంభ విరాగ స్త్యాగః ।
కర్తుం శక్యో న కలౌ యోగః కం తు యతీశగుణామృతభోగః ॥॥భజ॥

ఉపరి మహోపల వర్షాసారః మార్గే కంటక కర్దమపూరః ।
కక్షే భార శ్శిరసి కిశోరః సుఖయతి ఘోరః క స్సంసారః? ॥ ॥భజ॥

భజసి వృథా విషయేషు దురాశాం వివిధ విచిత్ర మనోరథకోశాం ।
కియదపి లభసే నహి తత్రైకం కింతు వ్రజసి మహాంతం శోకమ్ ॥
॥భజ॥

కశ్చన లోకే కరపుటపాత్రః పాతుం సుతమాశ్రిత మఠ సత్రః ।
తస్మిన్ వృద్ధేసతి స కళత్రః శపతి హి రండాసుత ఇతిపుత్రః ॥ ॥భజ॥

మనుజపతిం వా దిగధిపతిం వా జలజభవం వా జగదధికం వా ।
మమతాహంకృతి మలినో లోకః నిందతి నిందతి నిందత్యేవ ॥॥భజ॥

పాపహతో వా పుణ్యయుతోవా సురనర తిర్యక్ జాతిగతో వా ।
రామానుజపద తీర్థాన్ముక్తిం విందతి విందతి విందత్యేవ ॥ ॥భజ॥

గుణగుణినో ర్భేదః కిల నిత్యః చిదచిద్ద్వయ పదభేద స్సత్యః ।
తద్ద్వయ దేహో హరిరితి తత్వం పశ్య విశిష్టాద్వైతం తత్త్వమ్ ॥ ॥భజ॥

యతిపతి పదజల కణికాసేకః చతురక్షరపద యుగ్మ వివేకః ।
యస్య తు సాల నగర్యవలోకః తస్య పదేన హతో యమలోకః ॥ ॥భజ॥

చింతయ సర్వం చిదచిద్రూపం తనురితి తస్య హరే రనురూపం ।
తస్మా త్కస్మి న్కలయసి కోపం పశ్చా ద్భజసి దురాపం తాపమ్॥ ॥భజ॥

య శ్చతురక్షర మంత్ర రహస్యం, వేద తమేవ వృణీ హి సదస్యం ।
త చ్చరణద్వయ దాస్య ముపాస్యం తద్విపరీతం మత మపహాస్యమ్॥
॥భజ॥

వైష్ణవ కులగుణ దూషణ చింతాం మా కురు నిజకులశీలాహన్తాం ।
యతిపతిరేవ హి గురు రేతేషాం ఇతి జానీహి మహత్త్వం తేషామ్ ॥
॥భజ॥

విద్యానిపుణా వయ మిత్యన్యే హృద్యా ధనినో వయ మిత్యన్యే ।
సత్కులజాతా వయ మిత్యన్యే, తేషు కలిం పరిపూర్ణం మన్యే ॥ ॥భజ॥

యమకింకర కరశూలేలోలే పతదభిఘాత విఫాలే ఫాలే ।
దహతి తనుం ప్రతికూలే కాలే కిం రమయసి తత్కాలే బాలే॥ ॥భజ॥

సుమసుకుమారం శోభితమారం రతిసుఖసారం యువతిశరీరమ్ ।
గత జీవిత మతిఘోర వికారం, దృష్ట్వా గచ్ఛతి దూరం దూరమ్ ॥
॥భజ॥

నరవాహన గజ తురగారూఢాః నారీసుతపోషణ గుణగూఢాః ।
నానారంజక విద్యా ప్రౌఢాః నాగరికాః కిం యతయో మూఢాః ॥
॥భజ॥

యస్య ముఖస్థా యతిపతిసూక్తిః తస్య కరస్థా విలసతిముక్తిః ।
నరకే పతితం నవనవయుక్తిః న హి రక్షతి సామాన్య నిరుక్తిః॥ ॥భజ॥

శ్రుతిశిరసా మత్యంత విదూష్యం సూత్రా నభిమత మతివైదూష్యం ।
ప్రథమం మంగళమనృత విశేష్యం ప్రలపసి కిం ప్రాకృతకృత భాష్యమ్।
॥భజ॥

తస్కరజార విదూషక ధూర్తాః మస్కరమేని దిగంబరవృత్తాః ।
గుప్త సతీసుత ధనమదమత్తాః గురవః కిం పరవంచక చిత్తాః ॥
॥భజ॥

కాంతిమతీ సుకుమార కుమారం కేశవసింహ కిశోర ముదారం ।
రామానుజ మహిరాడవతారం మూకాంధానపి మోక్షయితారమ్॥
॥భజ॥

కాషాయాంబర కవచితగాత్రం కలితకమండలు దండపవిత్రం ।
విధృతశిఖా హరిణాజిన సూత్రం వ్యాఖ్యాత ద్వైపాయన సూత్రమ్ ॥
॥భజ॥

యామునపూర్ణ కృపోజ్జ్వల గాత్రం రామాబ్జాక్ష మనీక్షణ పాత్రం ।
కోమలశఠరిపు పదయుగమాత్రం శ్రీమాధవసేనాపతి మిత్రమ్ ॥
॥భజ॥

సాలగ్రామే సర్వహితార్థం యేనాస్థాపి గురోః పదతీర్థమ్ ।
తత్కుల దైవత మిహ పురుషార్థం సకలోపాయాధిక చరమార్థమ్॥ ॥భజ॥

ప్రవచన శక్తః ప్రజ్ఞాయుక్తః పరహిత సక్తః పరమవిరక్తః ।
నానాదైవత భక్తోప్యుక్తః న భవతి ముక్తో న భవతి ముక్తః ॥

॥భజ॥

సంత్యజ సకల ముపాయాచరణం వ్రజ రామానుజ చరణౌ శరణమ్ ।
పశ్యసి తమసః పారం నిత్యం సత్యం సత్యం పునరపిసత్యమ్ ॥

॥భజ॥

భగవద్రామానుజ షట్త్రింశత్ సాలగ్రామ గురూత్తమ వంశ్యః ।
కౌండిన్యః కవి రాహ పవిత్రం రంగార్యో యతిరాజ స్తోత్రమ్ ॥

॥భజ॥

*ఇతి శ్రీమత్సాలగ్రామ స్థలాచార్య పురుషోద్దండ*
*వేదాంత రంగనాథాచార్య విరచిత భజయతి రాజ స్తోత్రం సంపూర్ణమ్*

**శ్రీమతే రామానుజాయ నమః**

**ప్రియ భగవత్ బంధువులారా !**

✳ పూలు, కాయలు, కొమ్మలూ వేటికవే వేరైనా ఒకే చెట్టు నుంచి వస్తాయి.
పరస్పరం హెచ్చుతగ్గులూ, ఈర్ష్యాసూయలూ, అణచివేతలూ,
ఆధిపత్యాలు ఉండవు.
అందుకే అవన్నీ కలిసి చెట్టుకి అందాన్ని పెంచుతాయి.

✳ వివిధ జాతులవృక్షాలు, రాళ్ళురప్పలు, పలురకాల ప్రాణులు ఒకే
పర్వతాన ఉంటాయి. ఒకదానిపై మరొకటి పోటీ పడవు,
ఈర్ష్యాద్వేషాలుండవు. దేని బ్రతుకు దానిదే.
అందుకే అవన్నీ తమని పోషించే ఆ పర్వతపు అందాన్ని పెంచుతాయి.

✳ శరీరానికి అంగాలెన్నో, వేటి పని అవి చేసుకుంటాయి. పరస్పర
ఆక్రమణలు లేవు.
నేను గొప్ప అంటూ డాంభిక ప్రదర్శనలు లేవు. కష్టసుఖాలను సమంగా
పంచుకుంటాయి. అందుకే ఆ వ్యక్తి ఆరోగ్యానికీ, అందానికీ అవి
తోడ్పడుతూ ఆనందాన్ని పెంచుతాయి. **అలానే ..............**

✳ ఎన్నో కులాలు, జాతులు, వర్ణాలు, వర్గాలు, ఆస్తులు, అంతస్తులూ ఉండే
మనుషులున్నారు ఈ భూమిపై. ఈభూమి వీరందరికీ గాలినిస్తోంది,
నీరునిస్తోంది, తిండి, బట్టా, వసతులనిస్తోంది.
తల్లిగా సుఖదుఃఖాలలో అక్కున చేర్చుకుని కాపాడుతోంది.
మంచివానినే కాక చెడినవారినీ రక్షిస్తోంది.

**ఆధిపత్యాల పోరుమాని, ఈర్ష్యాసూయలతో పరస్పర ఆక్రమణలు మాని పరుల కష్టసుఖాలకు కరిగే గుండె, సహాయపడే చైతన్యము ఈ మనుష్యులకుంటే.....**

ఈ మట్టిమీద శాంతిపవనాలు వీస్తాయి! ప్రకృతి మాత పులకిస్తుంది! అందరికీ ఆనందాన్నిస్తుంది!

**ఈ ప్రకృతిధర్మాన్ని అతిక్రమించే సాహసం మనిషే చేస్తున్నాడు.**

అన్నీ తెలుసుననుకుంటాడు, అజ్ఞానాంధకారంలో కూరుకుపోతున్నాడు. అత్యాశాపరుడై అందరినీ ఆక్రమించాలని, బలహీనుణ్ణి ప్రలోభాలతో అణచడానికి శక్తిని పెంచుకుంటూ తన బ్రతుకునీ, పరుల జీవితాలనీ దుఃఖమయం చేస్తూ భూమాత కంట శోకాశ్రువులు కురుపిస్తున్నాడు. ఆ తల్లి ఆవేదనే అతివృష్టులు, సునామీలూ. ఆమె ఆక్రోశమే అనావృష్టులు, భూకంపాలు రకరకాల ఈతిబాధలూనూ. ప్రకృతి ప్రకోపిస్తే మనిషి చేయగలిగేదేమీ లేదనేది ఎన్నో సార్లు సుస్పష్టం.

## ఆ ప్రక్కృతి ప్రసన్నం కావాలంటే ?

దురభిమానాన్ని దూరం చేయాలి. అత్యాశ వదలాలి. వినయం నేర్వాలి.
జాలిగుండెతో పొరుగువాడికి తోడుపడే ఔదార్యం ఉండాలి.
సర్వ ప్రాణినీ సమతాదృష్టితో చూడగలగాలి.

ఈ గుణాలున్న మనిషిని లోకం మాధవుడిగ ఆరాధిస్తుంది. తరతరాలకి అతడి జీవితాన్ని ఆదర్శంగా అందిస్తుంది. అలాంటి మనిషి ఉన్నచోట ప్రకృతి పరవశించి ప్రసన్నమౌతుంది. ఈ గుణాలు అనుకరించినా, అభ్యసించినా సరే, లోకం హర్షిస్తుంది. అనుకరణ కొన్ని ప్రాణులే చేస్తాయి. మనిషికి అనుకరించే తెలివి అత్యధికంగా ఉంది. అయితే .... అనుకరించదగిన మనిషేడి?

**యుగాలు గడచినా మరుగుపడని చరిత్ర, సార్వకాలికమైన సుగుణాల రాశి, మంచి మనిషి "శ్రీరామ చంద్రుడు"**

దంభం లేని బ్రతుకు, త్రికరణశుద్ధి, సేవానిరతి,
పరహిత ప్రవృత్తి రాముడి సొంతం.
సర్వప్రాణులపై సమతాదృష్టి శ్రీరాముడి జీవనాడి.
పడరానిపాట్లుపడి అడవిజీవితం గడిపినా, ఆలిని పోగొట్టుకొని అగచాట్లు పడినా,
తాను నమ్మిన విలువలను వదలలేదు. పరోపకారం మరువలేదు.

అతని సన్నిధిలో చెట్లు విరబూచాయి. ప్రకృతి పరవశించింది. ఋషులు సేద
తీరారు. మనుషులంతా మైమరచారు. కోతులూ, ఉడతలూ చరిత్రకెక్కాయి.
రాక్షసులు వైరాన్ని మరచి దాసులయ్యారు. దండన పొంది కూడా "శభాష్"
అన్నారు వాలి, రావణుడు వంటి వాళ్ళు కూడా.
మంచిమనిషిని ఎంత చూసినా ఇంకా...ఇంకా ...మిగిలే ఉంటుంది మంచి.

అతడు చూపిన సమతామార్గంలో నడిచారు ఆనాటి రామానుజులైన లక్ష్మణ, భరత శత్రుఘ్నులు, రామదాసులైన హనుమవంటివారు, రామానుయాయులైన శబరి, సుగ్రీవ, విభీషణ, గుహాదులూనూ.

**మనిషిని సమతామార్గంలో నడపడానికి రామానుజులు, రామదాసులూనూ ఎప్పటికీ అవసరమే........**

ఆనాటివారి సమతాసందేశం మనకందించే బాధ్యతను భుజాలకెత్తుకొని ఈ యుగంలోనూ ఒక లక్ష్మణార్యులు అవతరించారు. వారే **భగవద్ రామానుజాచార్యులు.** శ్రీరాముడు ఏర్పరచిన సమతామార్గాన్ని దృఢతరం చేయడానికి వీరేర్పరచిన సూత్రాలు వెయ్యేండ్లైనా ఇప్పటికీ ఆచరణయోగ్యాలై నిత్యనూతనంగ వెలుగొందుతున్నాయి.

**"ఆదౌ జగదాధారః శేషః తదను సుమిత్రానందన వేషః**
**తదుపరి ధృతహల ముసల విశేషః తదనంతర మభవత్ గురు రేషః"**

సేవామార్గం తెలిపినది కృతయుగంలో ఆదిశేషుడు. ఆపై త్రేతాయుగంలో లక్ష్మణుడు. అటుపై ద్వాపరాన బలరాముడు, ఈ కలియుగానికి ఉత్తమగురువైన శ్రీమద్ రామానుజాచార్యులవారు.....ఇలా అవతార పరంపర సాగుతోంది.

**ఎవరీ రామానుజులు?.......................... ఏమిటి వీరు చూపిన సమతామార్గం ?...........**

# సమతామూర్తి శ్రీ భగవద్రామానుజాచార్యులు (1017-1137)

క్రీ॥శ॥ 1017లో శ్రీ పెరంబుదూరు (తమిళనాడు)లో ఈ భూమిపై అడుగు పెట్టారు. 120 సం॥ జీవించి, సమతాసందేశాన్ని లోకంలో విస్తరింపచేసిన గొప్ప సంఘ సంస్కర్త. ప్రసిద్ధ తాత్త్వికులు, ఆచార్యవర్యులు శ్రీరామానుజులవారు.

వేదాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తత్సారాన్ని స్వయంగా ఆచరించి, ఇతరులతో ఆచరింపచేసి కోరిన వారందరికి దాపరికం లేకుండా అందించిన ఉదారమైన హృదయం కల ఆచార్యులు శ్రీరామానుజాచార్యులవారు.

## శ్రీరామానుజులవారి సందేశాల సారమిది

- పేర్లు, రూపాలు ఎవరెలా తెలిపినా "భగవంతుడు" ఒక్కడే! ఆయన అనంత దయాసాగరుడు. ఈ జగత్తు, జీవరాశి అంతా ఆయన ఆధీనంలోనే నడుస్తున్నది.
- ఈ సత్యాన్ని గుర్తించక, అజ్ఞానంతో, అహంకరించే జీవుల దోషాలను కూడా అపారమైన కరుణతో ఆయన మన్నించి ఆదుకొంటున్నాడు.
- త్రికరణశుద్ధితో తనను విశ్వసించి, శరణు వేడిన వారిని పరిపూర్ణులుగా తీర్చిదిద్ది, తన ఉపకరణాలుగా మలచుకొంటున్నాడు.
- భగవంతుడి అనుగ్రహాన్ని పొందడానికి ఆతణ్ణి దర్శించడానికి జీవులందరూ అర్హులే !

  కుల మదాన్ని, విద్యా మదాన్ని, ధన మదాన్ని, అధికార మదాన్ని వీడి భగవంతుని సంతానంగా అందరిని గుర్తించి, ప్రేమించేవాడే భగవంతునికి ఇష్టుడు.
- భగవదనుగ్రహానికి అందరూ పాత్రులే అని గుర్తించక, వివక్షచూపే దురహంకారి మహాపాపి! దైవ వ్యతిరేకి! కులమేదైనా నిజమైన అస్పృశ్యులంటే అలాంటివారే.

## శ్రీరామానుజుల వారు చేసిన సంఘసంస్కరణలు కొన్ని...

- ✳ వివిధ కులాలలో జన్మించిన 12మంది మహాభక్తులైన ఆళ్వార్ల బోధనలను వేదాలతో సమానంగా ఆలయాలలో పఠింపచేసి బహుళవ్యాప్తి చేసారు. వారి విగ్రహాలను దేవాలయాలలో పరివారార్చనలో కూడా చేర్చారు.

- ✳ సర్వులకూ ఆరాధనా యోగ్యమైన భక్తి, శ్రద్ధా కేంద్రాలుగా శ్రీరంగం, తిరుమల, తిరుపతి, కంచి, మేల్కోట వంటి ఎన్నో దేవాలయాలను తీర్చిదిద్దిన గొప్ప మార్గదర్శకులు శ్రీరామానుజులవారు.

- ✳ "దీన దళిత, వంటి వివక్ష వదిలి, కోరినవారందరికి మంత్రమిచ్చినందుకు నేను, ఘోర నరకాలపాలై, వారుమాత్రం దుఃఖాల ఊబినుండి తరిస్తూంటే, నాకదే చాలు! నేను ఆ నరకానికి సిద్ధం!" అని ప్రకటించి, ఆగ్రహించిన గురువునుసైతం ప్రసన్నులను చేసుకున్న సాధుశీలి శ్రీరామానుజా చార్యులవారు.

- ✳ "తిరుప్పాణాళ్వార్" వంటి మహాభక్తులు జన్మించిన మీకులం అస్పృశ్యమెలా అవుతుంది? మీరు 'పవిత్ర కులజులు' "(తిరుక్కులత్తారులు).......నిత్య వైష్ణవులు"అని ప్రకటించి, క్రీ॥శ॥ పదకొండవ శతాబ్దంలోనే మేల్కోటలో "దళితులకు దేవాలయ ప్రవేశం" కావించిన సాటిలేని సమతామూర్తి శ్రీరామానుజాచార్యులవారు.

- ✳ భగవంతుని మీద ప్రేమతో మేల్కోట దేవాలయానికిచేరి దేహం విడిచిన ముస్లిం రాజకుమార్తెను "బీబీ నాచ్చియార్" గా ఆదరించి లక్ష్మీ దేవితో సమానంగా ఆరాధింపచేసిన ఉదార సమతామూర్తి శ్రీరామానుజాచార్యులవారు.

- ✳ దైవంయొక్క ఘనతను, వ్యక్తులమధ్య ఉండవలసిన సమత, మమతలను లోకాన వ్యాప్తి చేసిన శ్రీ రామానుజాచార్యులవారు మనకు చేసిన ఉపకారాలు అసంఖ్యాకం.

"శ్రీరామానుజులు అవతరించి వెయ్యేళ్ళు కానున్న సందర్భంగా వాటిలో కొన్నింటినైనా తలచుకొందాం. ఆచరిద్దాం. వారి స్ఫూర్తితో వాడవాడలా భగవంతుని ప్రేమ సందేశాన్ని "భక్తి ఉద్యమంగా" అందిద్దాం!

సమతామూర్తి శ్రీరాముడి పాదుకలను ఆశ్రయిస్తే, ఆరాధిస్తే సంపదలూ, రాజ్యమూ పదింతలయ్యాయని తిరిగొచ్చిన శ్రీరాముడితో ఆ రాముని అనుజుడైన భరతుడు ఆనాడే చెప్పాడు. పాదుకారాధనకి నాంది పలికాడు.

ఈనాడు ఈరామానుజుణ్ణే ముందు పెట్టుకొని శ్రీరామపాదుకారాధన చేస్తే మన సంపదలూ పదింతలవుతాయి.

## శ్రీరామపాదుకలు

**అహల్య పాపాలను తొలగించి, పావన మొనర్చాయి!**

**భరతుని తాపాన్ని పోగొట్టి, ధర్మకర్తగా నిలిపాయి!**

**ప్రపంచానికే సమతా రాజ్యాన్ని అనుగ్రహించాయి!**

**సుగ్రీవుని భయాన్ని తీర్చి సుఖ,సంపదలిచ్చాయి!**

**శరణువేడిన విభీషణుణ్ణి రారాజుని చేశాయి!**

**ఋషులకు శాంతిని పెంచాయి. పక్షికి మోక్షాన్నిచ్చాయి!**

సమస్త దోషాలను తొలగించి, సర్వులకు శాంతి, శ్రేయస్సులను ప్రసాదించే
శ్రీరామ పాదుకలను మనసారా కొలుద్దాం!
శిరసా ధరిద్దాం. సర్వ సంపదలను, ఆనందాన్ని పొందుదాం.
మనమందరమూ కలసి శ్రీరామ పాదుకలను హృదయ మందిరంలో నిలిపి
ప్రేమజలాలతో అభిషేకిద్దాం!
శ్రీరామ పాదుకా పట్టాభిషేకాన్ని అందరిచేతా చేయిద్దాం!

**రండి! కదలిరండి!**

- వాడవాడల్లో భక్తమండళ్ళు ఏర్పరుద్దాం.
- శ్రీరాముడి పాదుకలని, దివ్య రూపాన్ని అందుకుందాం.
- నచ్చిన ఇంట్లోనో, మందిరంలోనో గోష్ఠిని ఏర్పరుద్దాం.
- మనోబలం, మంది బలం, మంచి సంపదలనిమ్మని రోజూ దీక్షగా పూజిద్దాం.
- పలికే ప్రతి నామానికి ఓ బియ్యంగింజ ఏరమందాం.
- ప్రతి ఇంటికి శ్రీరాముడి, శ్రీరామానుజుడి సమతా సందేశాన్ని అందిద్దాం.
- ఉత్సాహవంతులందరితో ప్రతివాడలో, గ్రామంలో ఓ “సమతామండలి”ని ఏర్పరుద్దాం.
- నామాంకిత బియ్యాన్ని ఒకచోట చేరుద్దాం.
- మీ ప్రాంతంలోని సమతా మండళ్ళు చేసిన ఈ సేవ అందరికీ తెలిసేట్టు, ఆ పాదుకలను శిరసా ధరించి, ఒకచోట చేరి, “శ్రీరామ పాదుకా శోభాయాత్ర” జరుపుకుందాం.
- వాడవాడలా ప్రేమ నింపుకువచ్చిన పాదుకా సహస్రాలకు క్షీరాభిషేకాలు జరిపి,

  ఆ ప్రసాదాన్ని తిరిగి మన ఊళ్ళల్లో ఇంటింటికీ అందిద్దాం.
- అరిష్టాలను అరికడదాం. ప్రకృతి వైపరీత్యాలను తొలగిద్దాం. రాష్ట్రానికీ, దేశానికీ బలాన్ని కలిగిద్దాం. శాంతిని సాదిద్దాం....

**శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి**




* సమతామూర్తి శ్రీరామానుజుల 216 అడుగుల పంచలోహవిగ్రహం.
* శ్రీరంగం, తిరుమల, కంచి, మొదలైన 108 సుప్రసిద్ధ శ్రీవైష్ణవ దివ్యదేశాల సమాహారం.
* సమాజానికి స్ఫూర్తిదాయకములైన రామానుజుల వారి జీవిత విశేషాల దృశ్యమాలిక.
* ఆధ్యాత్మిక, విజ్ఞానదాయకములైన పుస్తక భాండాగారం.
* వైదిక ధర్మప్రచారకులను, సామాజిక సేవా తత్పరులను తీర్చిదిద్దే శిక్షణకేంద్రం.

పెద్దలకు ఆనందాన్ని, పిల్లలకు ఆహ్లాదాన్ని కలిగించే మరిన్ని విశేషాలతో శ్రీరామనగరం, జీవాప్రాంగణంలో “సమతామూర్తి స్ఫూర్తి” కేంద్రాన్ని శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారి నేతృత్వంలో మనమంతా కలసి నిర్మించుకో బోతున్నాం.

**మన భాగస్వామ్యం**

ప్రతినెలా మనకోసం ఎంతోకొంత సంపాదిస్తాం. జీవితంలో ఒక్కనెల సంపాదనను ఇలాంటి ఆచార్యుల సేవకోసం అర్పించగలమా? అలా మనపేరు ఆ ఆచార్యుల సన్నిధిలో శాశ్వతంగ పదిలపరచుకోగలమా?

అయితే రండి! కదులుదాం! మన వివరాలనిద్దాం! ఒక్కసారే అంతా అర్పించ లేకపోయినా ఫర్వాలేదు రెండు, మూడు విడతలుగానైనా సమర్పిద్దాం. మనమూ పాల్గొందాం! మన బంధు, మిత్రులనందరినీ పాల్గొనమని ఆహ్వానిద్దాం!

**ఎలా పాల్గొనవచ్చు?**

మనది కానీ, మనవాళ్ళెవరిదైనా కానీ ఈ.మెయిల్, మన ఫోన్ నెంబరు, పూర్తి చిరునామా తెలియచేస్తూ, మన పవిత్రమైన సమర్పణని....

**'శ్రీరామానుజసహస్రాబ్ది'**

ఆంధ్రాబ్యాంక్ A/c No: 209710100000007
IFSC Code: ANDB0002097 కి సమర్పిద్దాం.

నిర్మాణ విశేషాలు వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**శ్రీరామానుజుల సమతాసందేశాన్ని వాడవాడలా అందించి తరిద్దాం!!**

***మరిన్ని వివరాలకు***

**శ్రీరామానుజ సహస్రాబ్ది, జీవా ప్రాంగణం, శ్రీరామనగరం, ముచ్చింతల్,**
**శంషాబాద్, రంగారెడ్డి జిల్లా.509325. ఫోన్: 9553549971/72.**
E-mail : contact@sriramanujasahasrabdi.org
Visit us: www.sriramanujasahasrabdi.org

## శ్రీరామ పాదుకా పట్టాభిషేకం

### మనం ఏం చేయాలి?

1. మన ప్రాంతంలోని భక్తులందరమూ కలసి "శ్రీరామ పాదుకా పట్టాభిషేక భక్తమండలి" గా ఏర్పడుదాం!

2. శ్రీరామచంద్రుడు సూర్యవంశీయుడు, కనుక ప్రతి ఆదివారం "సత్సంగం" నిర్వహించుకొందాం.

3. మనం స్వీకరించిన "శ్రీరామ పాదుకలకు" ఆ ఆదివారం అందరమూ కలసి పూజలు నిర్వహించుకొందాం.

   వారంలో మిగిలిన రోజులలో "శ్రీరామపాదుకలను" మన ఇండ్లలో ఉంచుకొని ఆరాధిద్దాం.

4. 'శ్రీరామ నామం' పలుకుతూ బియ్యపు గింజలు ఏరుదాం. వాటిని పట్టాభిషేక సమయంలో వినియోగిద్దాం!

5. శ్రీరామ పాదుకా వైభవాన్ని, శ్రీరామానుజుల సందేశాన్ని అందించే 'సమతారథా'న్ని సాదరంగా మన ప్రాంతాలకి ఆహ్వానిద్దాం. సందేశాన్ని స్వీకరిద్దాం. సమతా భావంతో జీవిద్దాం!

6. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మనమందరమూ కలసి మన ప్రాంతాలలో **'శ్రీరామపాదుకా పట్టాభిషేకం"** నిర్వహించుకొందాం. అంతవరకు శ్రీరామ పాదుకలను ఆరాధించి తరిద్దాం!

### మరిన్ని వివరములకు


**శ్రీరామపాదుకా పట్టాభిషేక నిర్వహణ సమితి**
జీవా / వికాసతరంగిణి
శ్రీరామనగరం, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా. 509325
ఫోన్ 93913 55169, 99890 32311

**శ్రీరామపాదుకా పట్టాభిషేక నిర్వహణ సమితి**
**జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్**
సీతానగరం - 522501, గుంటూరు జిల్లా.
ఫోన్ 08645 272929